# బూటకపు ఎన్‌కౌంటర్‌ను ఖండిస్తున్నాం

# జ్యుడీషియల్ ఎంక్వైరీ జరపాలి

**ఆంధ్ర - ఒడిశా బోర్డర్‌లో ఎన్‌కౌంటర్ పేరుతో పోలీసులు 24 మంది మావోయిస్టులను హతమార్చడం అమానుషమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వామపక్ష పార్టీల నేతలు ఉద్ఘాటించారు. ఈ మేరకు వామపక్ష పార్టీలు నేడొక ప్రకటన విడుదల చేశాయి.**

ఆంధ్రా, ఒడిశా పోలీసులు, కేంద్ర బలగాలు మూకుమ్మడిగా మావోయిస్టుల సమావేశంపై కాల్పులకు పాల్పడ్డారు. ముందస్తు ప్రణాళికతో పోలీసులు కాల్పులు జరిపి 24 మంది మావోయిస్టుల మరణానికి కారణమయ్యారని భావిస్తున్నాం. ఇంత భారీగా ప్రాణ నష్టం జరిగిన ఘటన ఇదే ప్రథమం. మావోయిస్టులను పట్టుకొనే అవకాశమున్నప్పటికీ దుర్మార్గంగా ఎన్‌కౌంటర్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ముమ్మాటికీ ఏకపక్షంగా పోలీసులు చేసిన ఎన్‌కౌంటర్. మావోయిస్టుల మృతదేహాలకు హడావుడిగా పోస్టుమార్టం నిర్వహించడం కూడా పలు అనుమాలకు తావిస్తోంది. పోలీసులు జరిపిన ఏకపక్ష ఎన్‌కౌంటర్‌పై జ్యుడీషియల్ ఎంక్వైరీ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం.

| | | |
|---|---|---|
| **కె. రామకృష్ణ**<br>సిపిఐ | **పి. మధు**<br>సిపిఐ(యం) | **వై.సాంబశివరావు**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **గుర్రం విజయకుమార్**<br>సిపిఐ(యంఎల్) | **యం.వెంకటరెడ్డి**<br>యంసిపిఐ(యు) | **ఎన్.మూర్తి**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ |
| **చిట్టిపాటి వెంకటేశ్వర్లు**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **బి.ఎస్ అమర్ నాథ్**<br>యస్‌యుసిఐ(సి) | **పి.వి.సుందరరామరాజు**<br>ఫార్వర్డ్‌బ్లాక్ |
| **25-10-2016** | **జానకి రాములు**<br>ఆర్‌యస్‌పి | |